విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

ధాన్యం బకాయిలు తక్షణమే జమ చేయాలి

విశాలాంధ్ర - పెంటపాడు : దేశానికి అన్నం పెట్టే రైతు సుభిక్షంగా ఉంటేనే, దేశం బాగుంటుందని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కళింగ లక్ష్మణరావు అన్నారు. పెంటపాడు మండలం ఆకుతీగపాడు గ్రామంలో రైతు భరోసా కేంద్రం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కళింగ లక్ష్మణరావు మాట్లాడుతూ ఆకుతీగపాడు రైతు భరోసా కేంద్రం పరిధిలో 210 మంది రైతుల వద్ద నుండి గత ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయగా, అప్పటి ప్రభుత్వంలో కొంతమందికి నామమాత్రంగానే నగదు జమ చేశారని, ధాన్యం తొలి రెండు నెలలు గడచినప్పటికి 210 మంది రైతులకు రూ.1 కోటి 50 నుండి రూ.3కోట్ల వరకు జమ చేయాల్సి ఉందని, తక్షణమే రైతుల ఖాతాలలో నగదు జమ చేయాలని డిమాండ్ చేశారు. సార్వా సాగు పండించడానికి రైతులు సిద్ధంగా ఉన్నా,దాళ్వా ధాన్యం నగదు జమ కాక పంటలు వేయడానికి రైతులు సతమతం అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు మాట్లాడుతూ శ్రమించి పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు సబ్సిడీ ధరకు సకాలంలో అందించాలని కోరారు. రైతు సంఘం నాయకులు బందారు శ్రీనివాసరావు మాట్లాడుతూ దాళ్వా ధాన్యం బకాయిలు తక్షణమే రైతుల ఖాతాల్లో జమ చేయాలని, సత్వరమే కౌలు రైతులకు కౌలు రైతు గుర్తింపు కార్డులు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు పెంటపాడు మండల అధ్యక్షులు బుద్దన ధనరాజు, రైతులు వంకా అప్పారావు, వంక రామకృష్ణ, కొణతాల నాగరాజు, జాలపర్తి నాగేశ్వరరావు, మొఖమాట్ల వీరన్న, మొఖమాట్ల రాంబాబు, పడాల రామారావు, జమ్మిశెట్టి శ్రీనివాస్, సోమిశెట్టి సత్యనారాయణ, జమ్మిశెట్టి అంకారావు, అలమండ అజయ్, దేపల్లి సుబ్బారావు, గెద్దం రమేష్, అంబటి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

సహకరించిన అందరికీ ధన్యవాదాలు : కలెక్టర్

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు జిల్లా కలెక్టర్ బాధ్యతలనుంచి మంగళవారం వె. ప్రసన్న వెంకటేష్ రిలీవ్ అయ్యారు. జిల్లాలో విధులు నిర్వహణ పరంగా ఈ రెండున్నర ఏళ్లకాలం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని ఆయన పేర్కొన్నారు. తాను జిల్లా కలెక్టర్ గా విధులను సమర్థవంతంగా రెండు న్నర ఏళ్లకు పైగా జిల్లాకు సేవలు అందించడంలో సహకరించిన జిల్లా జాయింట్ కలెక్టర్, జిల్లాఎస్.పి, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, మున్సిపల్ కమీషనర్లు, ఇతర అధికారులు ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ప్రసన్న వెంకటేష్ తెలిపారు. ప్రజలు, మీడియా, స్వచ్ఛంద సంస్థలు ఇచ్చిన సహకారానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. కలెక్టర్ గా అందరి మన్ననలు పొందిన కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్. 2022 జనవరి, 26వ తేదీన జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టారు. అకాల వర్షాలు, గోదావరి వరదల సమయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఆస్తి, ప్రాణనష్టం లేకుండా సమన్వయంతో పనిచేశారు. మహిళలు, పిల్లల ఆరోగ్య పోషణపై దృష్టి సారించి 'ప్రాజెక్ట్ అక్షజ' సెయింట్ థెరిస్సా కళాశాల సహకారంతో ఐటిడిఎ మండలాల్లో పోషకాహారలోపం ఉన్న పిల్లలు, రక్తహీనత ఉన్న మహిళలకు సియస్ఆర్ చొరవ ద్వారా అనుబంధంగా పోషకాహారం అందించడంలో విశేష కృషి చేశారు. హింసాత్మక ఘటనలకు తావులేకుండా పారదర్శకంగా ఎన్నికలను విజయవంతంగా నిర్వహించారు.

నేడే జిల్లాకు కొత్త కలెక్టర్

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు జిల్లా కలెక్టర్‌గా నియమితులైన కె.వెట్రిసెల్వి బుధవారం బాధ్యతలు స్వీకరించ నున్నారు. మొదట ప్రకాశం జిల్లాలో శిక్షణా కలెక్టర్ గా పనిచేశారు. 2016 నుంచి ఏడాదిన్నరపాటు మదనపల్లి సబ్ కలెక్టర్‌గా పని చేస్తునే కుప్పం నియోజక వర్గానికి ప్రత్యేక అధికారిణిగా అదనపు బాధ్యతలు నిర్వహించారు. నెల్లూరు జాయింట్ కలెక్టర్, సమగ్ర శిక్షా ఎస్‌పిడిగా పనిచేశారు. 2024 ఫిబ్రవరి నుంచి స్త్రీ శిశు సంక్షేమ శాఖలో డైరెక్టర్‌గా ఉన్నారు. తాజా బదిలీల్లో ఏలూరు జిల్లా కలెక్టర్‌గా నియమితులయ్యారు. కలెక్టర్ వెట్రిసెల్వి బుధవారం ఉదయం జిల్లాకు చేరుకుంటారు. కలెక్టరేట్‌లో ఉదయం గం.9.30లకు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. దేశంలోని అతిపెద్ద రెవిన్యూ డివిజన్ గా గుర్తింపు పొందిన మదనపల్లి సబ్ కలెక్టర్‌గా తనదైన శైలిలో రాణించారు. చిన్నవయస్సులోనే 2014లో ఐఎఎస్‌లో 143 వ ర్యాంకును సాధించిన వెట్రిసెల్వి కుప్పం స్పెషల్ ఆఫీసర్‌గా ప్రతిభ చూపారు. నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పదోన్నతి పొందారు. భూ సమస్యలన్నింటిని పరిష్కరించి తనదైన శైలి చూపించారు.

బాలలతో భిక్షాటన చేయిస్తే సమాచారమివ్వండి

జిల్లా బాలల సంరక్షణ అధికారి డాక్టర్ సి హెచ్ సూర్య చక్రవేణి

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు జిల్లా ఆర్ఆర్ పేట, పత్తేబాద్‌లో నెలల వయస్సు కలిగిన బాలునితో భిక్షాటన చేస్తున్న తల్లిని చైల్డ్ హెల్ప్ లైన్-1098 సిబ్బంది ద్వారా గుర్తించి డిసిపియు కార్యాలయానికి తీసుకుని వచ్చారు. తల్లికి జిల్లా బాలల సంరక్షణ అధికారి డాక్టర్ సి హెచ్ సూర్య చక్రవేణి కౌన్సెలింగ్ ఇచ్చారు. వారు పెదవేగి మండలం సూర్యపేట గ్రామానికి చెందిన వారని, భిక్షాటన చేసుకుంటూ జీవనం సాగిస్తునారని, ఇది వారి కుల వృత్తిగా భావిస్తున్నారని చక్రవేణి తెలిపారు. ఎవరైనా చిన్నారులతో భిక్షాటన చేయిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

పుట్టుకతో వచ్చే వ్యాధులపై అవగాహన

విశాలాంధ్ర - భీమవరం టౌన్ : పుట్టుకతో వచ్చు లోపాలు , వ్యాధులపై ప్రతి వైద్యుడు అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్.డి. మహేశ్వరరావు వైద్యులకు సూచించారు మంగళవారం రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్లో ఏర్పాటుచేసిన, వైద్యులు, స్టాఫ్‌నర్స్, ఏఎన్ఎంలకు శిక్షణ నిర్వహించారు, అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్క వైద్యాధికారి పుట్టుకతో వచ్చే లోపాలు, పుట్టుకతో వచ్చే అంగవైకల్యం,అభివృద్ధి లోపాలు, పోషకాహారం వల్ల వచ్చు లోపాలు గూర్చిఅవగాహన కలిగి ఉండాలన్నారు, ప్రత్యేకమైన అవసరతల గల పిల్లలను స్పెషలిస్టులకు చూపించి మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. జి.భావన,డిస్టిక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్. వై.వెంకటేశ్వరరావు పలువురు వైద్యులు, ఏనములు పాల్గొన్నారు.

ఘనంగా బాపిరాజు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -భీమవరం: డెల్టా అభివృద్ధికి మాజీ ఎంపి కనుమూరి బాపిరాజు చేసిన సేవలు మరువరానివని భీమవరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి అంకెం సీతారామ్ అన్నారు. కనుమూరి బాపిరాజు జన్మదిన వేడుకలను పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంకెం సీతారామ్ మాట్లాడుతూ దేశ రాజకీయాల్లోనే బాపిరాజు అంటే తెలియని వారు ఎవరు లేరని మాజీ మంత్రిగా మాజీ మంత్రిగా, పార్లమెంట్ సభ్యులుగా, తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్‌గా బహుముఖ సేవలందించారని కొనియాడారు. ఉప్పుటేరుపై బ్రిడ్జి, జిల్లాలో రైల్వే డబ్లింగ్ , విద్యుతీకరణ, భీమవరంలో పాస్ పోర్ట్ కార్యాలయం ఇలా ఎన్నో గుర్తుండిపోతాయని గుర్తు చేశారు. తొలుత కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేకులు కట్ స్వీట్లు పంపిణీ చేశారు. పేదలకు, వృద్ధులకు మామిడి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా యూత్ అధ్యక్షులు సోము నాగకేశవబాబు, నాయకులు బోసం రవికుమార్, ఎ.వి.రామరాజు, కొల్లి సత్య శ్రీనివాస్, ఎస్.దేవ కుమార్, ఎం.డి.రమేష్, గనిశెట్టి కృష్ణమోహన్, అంకోలు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

TADEPALLIGUDEM MUNICIPALITY
E-PROCUREMENT TENDER NOTICE
Roc.No.2422/E1/2023-24 Dated : 25-06-2024

Sl No.	Name of the Work	Name of the Grant	Estimate Value (Rs in Lakhs)	Bid Downloading Start Date	Last Date for Receipt of Bids
1.	Civil, Works -01 Nos 01	General Work	4.98	26-06-2024	29-06-2024

Full details can be had from the Municipal Engineering Department during working hours or visit Web site **https://tender.apeprocurement.gov.in.**

Commissioner
Tadepalligudem Municipality

ఆశయంతో చేసే సేవలు స్ఫూర్తిని నింపుతాయి

విశాలాంధ్ర-ఏలూరు: అంకితభావం, ఆశయంతో చేసే సేవలు ప్రతిఒక్కరిలో స్ఫూర్తిని నింపుతాయని ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి) పేర్కొన్నారు. స్థానిక 9వ డివిజన్, తూర్పువీధిలోని విఠలేశ్వర స్పెషల్ ఇంగ్లీష్ మీడియం ఎలి మెంటరీ స్కూల్లో ఉచిత నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేసిన అనంతరం ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ తానిచ్చిన నినాదాన్ని స్వీకరించి సేవలకు ముందుకు వచ్చిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. జనసేన ఏలూరు ఇన్‌ఛార్జ్ రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలను ఉత్సాహ పరుస్తూ సేవా కార్యక్రమాలకు పునరంకితం చేయడం ఎమ్మెల్యే బడేటి చంటికే సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో క్లస్టర్ ఇన్‌చార్జిలు చోడే వెంకటరత్నం, మారం అను, ఇన్‌చార్జి బిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, డివిజన్ ఇన్‌ఛార్జ్‌లు పోలమరశెట్టి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం మండలం కాశిపాడు గ్రామంలో మంగళవారం మలే రియా వ్యతిరేక మాసోత్సవం లో భాగంగా ఎంపీపీ స్కూల్ నెం.2లో అవగాహన కార్యక్రమం ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సహాయకుడు నామాల రాజు మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కొద్దిపాటి నీరు ఇంటి పరిసరాలలో అనవసరపు వస్తువులలో నిల్వ ఉండుట వలన వాటిలో దోమలు పెరిగి అవి కుట్టుట వలన మలేరియా, డెంగ్యూ వ్యాధులు వస్తాయని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం. వెంకటేశ్వర్లు, టి యస్ వి రంగనాయకులు, ప్రసాద్, ఏ ఎన్ ఎం వి శివ కుమారి,ఆశ కార్యకర్తలు వర లక్ష్మి, కృష్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

అధైర్య పడవద్దు...అండగా ఉంటా

విశాలాంధ్ర-టీ నరసాపురం: అధైర్య పడవద్దు అండగా ఉంటానని వైసిపి కార్యకర్తలకు పోలవరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు భరోసా ఇచ్చారు. మండలం లోని మల్లుకుంట గ్రామంలో తెలుగు దేశం పార్టీ నాయకులు వైసిపి కార్యకర్త సాయల నాగేంద్ర చెయ్యి విరగకొట్టడంతో మంగళవారం నాగేంద్ర కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి దాడులను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధైర్య పడవద్దని అందరికీ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తుమ్మూరి శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫిట్స్‌తో విద్యార్థిని మృతి

విశాలాంధ్ర- పోడూరు : పాఠశాలకు హాజరై తరగతి గదికి వెళుతూ ఫిట్స్ కు గురైన విద్యార్థిని అపస్మార స్థితికి లోనై చికిత్స పొందుతూ మృతి చెందిన విషాద సంఘటన పోడూరు లో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రమైన పోడూరులోని డిఎస్ రాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న స్థానిక విద్యార్థిని చెల్లబోయిన అనూష గోపిక నందిని (14)సోమవారం యధావిధిగా పాఠశాలకు హాజరైంది. మధ్యాహ్నం భోజనం తరువాత విరామం అనంతరం తరగతి ప్రారంభ గంట మోగడంతో తరగతి గదికి వెళ్తుండగా ఫిట్స్ రావడంతో ఆపస్మార స్థితికి చేరుకుంది. వెనుక వచ్చిన తోటి విద్యార్థులు గమనించి ఉపాధ్యాయులకు చెప్పడంతో ఉపాధ్యాయులు వెంటనే ఆఫీసు గదికి తీసుకువచ్చి సపర్యలు చేస్తూ నందిని తాతయ్య కండిబోయిన భాస్కర రావుకు సమాచారం అందించారు. తాతయ్య పాఠశాలకు రాగానే ఆటోలో నందినిని మండల ఆరోగ్య కేంద్రం కు తరలించారు. అక్కడ ప్రాథమిక వైద్యం అందించి మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం 108 అంబులెన్సులో పాలకొల్లు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అక్కడ వైద్యులు నందిని అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. నందిని మృతి ఉపాధ్యాయులను విద్యార్థులను కలచివేసింది. నందిని ఇంటివద్ద విషాదచాయలు అలముకున్నాయి. మృతి చెందిన నందిని తల్లిదండ్రులు చెల్లబోయిన శ్రీనివాసరావు లక్ష్మిలు కాగా వీరి స్వస్థలం పోడూరు మండలం లోని వేడంగి. వీరికి ఇద్దరు కుమార్తెలు కాగా పెద్ద కుమార్తె ఇంటర్ చదువుతుండగా నందిని 9వ తరగతి చదువుతున్నది. నందిని తండ్రి శ్రీనివాస రావు మూడేళ్ల క్రితం కరోనా బారిన పడి మృతి చెందాడు. దాంతో లక్ష్మి తన ఇద్దరు పిల్లలతో పోడూరు లోని తన పుట్టింటికి వచ్చి ఉంటున్నది. ఇటీవల జీవనోపాధి నిమిత్తం లక్ష్మి తన పిల్లలను తన పుట్టింట్లో తన తల్లిదండ్రులకు అప్పగించి గల్ఫ్ వెళ్ళింది. తండ్రి లేకపోవటం తల్లి గల్ఫ్‌లో ఉండటం నందిని ఆకస్మికంగా మృతి చెందటం ఆ కుటుంబంలో విషాదం నింపింది.

పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-తణుకు: గత 30 సంవత్సరాలుగా తణుకు మండలంలో క్రైస్తవులు, ఇతరుల సంక్షేమానికి విశేషంగా కృషి చేస్తున్న యునైటెడ్ క్రిస్టియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జులై 2న వేల్పూరులో జరిగే సమావేశ పోస్టర్ మంగళవారం తణుకు శాసన సభ్యులు కార్యాలయంలో ఆరిమిల్లి రాధాకృష్ణ చేతులమీదుగా యు సి ఏ నాయకులు విడుదల చేశారు. తణుకు నియోజకవర్గంలో మతాలకు అతీతంగా ప్రతిఒక్కరి సంరక్షణ, ఐక్యతకు తప్పక కృషి చేస్తామని రాధాకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో యుసిఏ ప్రెసిడెంట్ మనోజ్ బాబ్, సెక్రటరీ బ్లెస్సింగ్ రాజ్, మాజీ అధ్యక్షులు ఎం. ఇశ్రాయేల్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డును ఆధునీకరిస్తా

విశాలాంధ్ర-నరసాపురం: నర్సాపురం జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న మార్కెట్ యార్డ్‌ను అన్ని రకాలుగా వినియోగించుకునేందుకు ఆధునికరిస్తానని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో నరసాపురం ఏఎంసీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ లో జరుగుతున్న కార్యకలాపాల గురించి ఆరా తీశారు. సేస్ విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మార్కెట్ యార్డును పరిసర ప్రాంతాలను వివిధ గోడౌన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ మార్కెట్ యార్డులో చాలా ఖాళీ ప్రదేశం ఉందని ఆ ప్రదేశంలో ప్రభుత్వ పరంగా చేపట్టే కార్యక్రమాలకు వీలుగా భవన సముదాయాలను నిర్మించి ప్రభుత్వపరమైన సమావేశాలను నిర్వహించుకోవచ్చు అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన వెంట మాజీ ఏఎంసీ చైర్మన్ దొండపాటి స్వాములు, కౌన్సిలర్లు కృష్ణవేణి, సూర్యకుమారి, పార్టీ నాయకులు పోలిశెట్టి సాంబ, అంబటి అరుణ తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో రైతుల అవస్తలు

విశాలాంధ్ర-తణుకు : గత జగన్ పరిపాలనలో రైతులు ఆకుమడి దగ్గరనుండి కోతలు సమయం వరకు రైతుల బాధలు వర్ణనాతీతం గా ఉండేవని తణుకు శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. స్థానిక ఉమ్మడి పార్టి కార్యాలయంలో మంగళవారం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతులు ధాన్యం ఎక్కడ అమ్ముకోవాలో కూడా తెలియని పరిస్థితి ఉండేదని అన్నారు. ఎరువులకు సంబంధించి సరైన పంపిణీ వ్యవస్థ వుండేది కాదని అన్నారు.సోసైటిలను నిర్వీర్యం చేసారని , కాలువలు నిర్వహణ లేక సరైన సమయంలో నీరు అందక ఐదేళ్ళలో రైతాంగం పూర్తిగా నష్టపోయిందని పేర్కొన్నారు. మంత్రిగా కారుమూరి అసమర్థ పాలనతో కనీసం ధాన్యం సేకరణ కూడా చేయించలేని పరిస్థితి ఉండేదని తెలిపారు. గోనె సంచులలో పెద్ద ఎత్తున దోపిడీకి తెరలేపారని ధాన్యాన్ని, బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు పంపిణి చేసి స్కాం లు చేసారని అన్నారు. సివిల్ సప్లయిస్ మంత్రిగా ఉన్న కారుమూరి కోట్లు దోచుకున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ నేతలు బసవ రామకృష్ణ, అయినంపూడి శ్రీదేవి, బొల్లాడ నాగరాజు, కలగర వెంకటకృష్ణ కొమ్మిరెడ్డి శ్రీనివాస్, పితాని మోహన్, ఉమ్మి రాంబాబు, బట్టివల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అంటువ్యాధులపై చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర -భీమవరం: పురపాలక సంఘ పరిధిలో అతిసారం, సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు అన్ని చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ ఎం.శ్యామల ఆదేశించారు. మంగళవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్లో అసిస్టెంట్ కమిషనర్ శ్రీవిద్య, మున్సిపల్ ప్రజారోగ్య, ఇంజనీరింగ్, సచివాలయ సిబ్బందితో కమిషనర్ అంటువ్యాధుల నిరోధక చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఓ.హెచ్.ఎస్.ఆర్ ట్యాంకులను క్రమం తప్పకుండా ప్రతి 15 రోజులకు ఒకసారి శుభ్రం చేయించి ఏమినిటీస్ సెక్రటరీ ధ్రువీకరణ పత్రాన్ని ఏఈకి అందజేయాలని ఆదేశించారు. త్రాగునీటి శాంపిల్స్ సంబంధిత ల్యాబ్‌లో టెస్టింగ్ జరుగుతుందో లేదో పర్యవేక్షించాలని ఆమె ఆదేశించారు. ఓ.హెచ్.ఆర్. ఎస్ ట్యాంక్ స్టెయిర్ కేస్ ప్యానల్స్ ఖాళీలు లేకుండా మరమ్మతులు చేయించాలని వార్డు సచివాలయ సిబ్బంది సదరు విషయాలను మానిటర్ చేయాలని ఆదేశించారు. ఓ.హెచ్.ఆర్.ఎస్, ఎస్.ఎస్, పిడబ్ల్యుడి ట్యాంకుల నీటి నిల్వలను తరచు టెస్టింగ్ చేయించాలని, గృహాల్లో వినియోగించే ట్యాంకులను కూడా టెస్టింగ్ చేయడంతో పాటు శుభ్రంగా ఉంచుకునేటట్టు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో పలు విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

డిఎన్నార్‌లో ముగిసిన వాలీబాల్ క్యాంపు

విశాలాంధ్ర -భీమవరం: గెలుపోటములతో సంబంధం లేకుండా క్రీడాకారులు ముందుకు సాగాలని డిఎన్నార్ విద్యా సంస్థల సెక్రెటరీ కరస్పాండెంట్ గాదిరాజు బాబు అన్నారు. డిఎన్నార్ కళాశాలలో ఈ నెల 3 వ తేదీ నుండి నిర్వహి స్తున్న వాలీ బాల్ కోచింగ్ క్యాంపు మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ విద్యా సంస్థల్లో క్రీడాకారులకు ఫీజు రాయితీతో విద్యనందిస్తున్నామని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాల ఉపాధ్యక్షులు గోకరాజు పాండురంగరాజు మాట్లాడుతూ పాతికేళ్లుగా వాలీబాల్ కోచింగ్ క్యాంపును తమ కళాశాలలో నిర్వహిస్తున్నందుకు జిల్లా వాలీ బాల్ అసోసియేషన్ సెక్రటరీ డాక్టర్ జి.వి.పవన్ కుమార్ రాజుకు, క్యాంపుకు ఆర్థిక సహాయం అందిస్తున్న వసుధ ఫౌండేషన్ చైర్మన్ ఎం.వెంకట రామరాజు, ఇతర దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ జి.మోజెస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వాలీబాల్ అసోసియేషన్ సెక్రటరీ పవన్ కుమార్ రాజు, వసుధ ఫౌండేషన్ కార్యదర్శి మంతెన కృష్ణంరాజు, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి.వి.నరసింహరాజు, వసుధ ఫౌండేషన్ ప్రతినిధి ఇందు కూరి ప్రసాదరాజు, సుబ్బరాజు భవనం కార్యదర్శి మంతెన రామచంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేష్‌కు నిమ్మల శుభాకాంక్షలు

విశాలాంధ్ర - పాలకొల్లు : వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర మానవవనరులు, ఐ.టీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీ శాఖల మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఈసందర్భంగా రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మంగళవారం ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్‌ను స్వయంగా కలిశారు. శాలువా కప్పి పుష్పగుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు.

రోడ్ల మరమ్మతు పనుల పరిశీలన

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం : తాడేపల్లిగూడెం-తణుకు ప్రధాన రహదారిపై మున్సిపల్ అధికారులతో హుటాహుటిన రోడ్డు మరమ్మతు పనులు చేస్తుం డగా శాసన సభ్యులు బొలి శెట్టి శ్రీనివాస్ పర్యవేక్షిం చారు. అనంతరం జనసేన నాయకులు మాట్లాడుతూ తాడేపల్లి గూడెం నియోజక వర్గానికి మంచి రోజులు వచ్చాయని జనసేన పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశి అన్నారు. మంగళవారం తాడేపల్లిగూడెం పట్టణం పోలీస్ ఐలాండ్ సెంటర్, తణుకు రోడ్డులో ఏర్పడిన గోతులను ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఆదేశాల మేరకు సుమారు రూ.10 లక్షల వ్యయంతో కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కాశీ మాట్లాడుతూ జయలక్ష్మి థియేటర్, బస్టాండ్ సెంటర్, ముత్యాలమ్మ గుడి నుంచి వచ్చే రహదారుల్లో కొన్ని ప్రాణాలు పోయాయన్నారు. బొలిశెట్టి శ్రీనివాస్ ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే మున్సిపాలిటీ పరిధిలోని రోడ్లను చేపట్టాలని కమిషనర్‌కు ఆదేశించారన్నారు. రహదారి మరమ్మతు పనులను మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ మురళీకృష్ణ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వర్తనపల్లి కాశి, కాళ్ళ గోపి, పాలూరి వెంకటేశ్వరరావు, పైబోయిన చిన్న వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

చెత్త తొలగింపు

విశాలాంధ్ర-లింగపాలెం: మేజర్ పంచాయతీ ధర్మాజీ గూడెంలో పారిశుధ్యపు పనులు చేపట్టారు. ఎంపీ డీవో రాంబాబు ఆదేశాల మేరకు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని ఇచ్చిన ఆదేశాలను పంచాయతీ అధికారులు చేపట్టారు. గ్రామంలో నివాస ప్రాంతాల మధ్యన, రహదారుల పక్కన ఉన్న చెత్త కుప్పలను తొలగిస్తున్నారు. నివాసాల మధ్య, రహదారులపై నీరునిల్వ లేకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. పరిశుభ్రతను పాటించేలా గ్రామ ప్రజలకు సూచనలు చేస్తున్నారు. గ్రామంలో ఉన్న బాలుర, బాలికల వసతి గృహంలో దోమల నివారణ కోసం వైద్యాధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.దోమల నివారణ మందులను పిచికారి చేయించారు.

విద్యతో ఉన్నత స్థితికి చేరుకోవాలి

విశాలాంధ్ర-మండవల్లి: విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి మంచి స్థాయికి చేరుకోవాలని చాపరాల దుర్గాప్రసాద్ సూచించారు. మంగళవారం ఉనికిలి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎన్డీఏ నాయకులు చాపరాల దుర్గాప్రసాద్, ఉపాధ్యాయురాలు తోట మాధవి ఆధ్వర్యంలో చలసాని కోటేశ్వరరావు వారి ఆర్థిక సహాయంతో నోటు పుస్తకాలు, పెన్నులు, ఇతర సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్ ఉజ్వలమవుతుందన్నారు. దాతలు ఇస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా దాతల సేవలను ఆయన కొనియాడారు. భవిష్యత్తులో కూడా గ్రామానికి ఎన్నో మంచి కార్యక్రమాలు చేయాలని వారిని కోరారు.ఈ కార్యక్రమంలో తమ్మినేని వెంకటేశ్వరరావు, జాజుల చింతారావు, తోట శేషయ్య, కొడాలి వెంకటేశ్వరరావు, గుడివాడ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-టీ నరసాపురం: విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు వినియోగించుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి తోట లక్ష్మీనారా యణ తెలిపారు. తిరుమల దేవిపేట మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా మంగళవారం విద్యార్థులకు స్టూడెంట్స్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుంచే ప్రణాళికాబద్ధంగా విద్యను అభ్యసించాలి అన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో స్వేచ్ఛతో కూడిన విద్యను అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో వడ్డే శ్రీను,కృష్ణమూర్తి నాయుడు, నాని, శ్రీను, రామ లింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రంలో పిచ్చి మొక్కల తొలగింపు

విశాలాంధ్ర - గణపవరం: ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ధ్యేయంతో గణపవరం మండలం పిప్పర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత కొన్నాళ్ల నుండి పిచ్చి మొక్కలు చెత్తాచెదారంతో నిండి ఉన్న ఈ ఆసుపత్రు లను గత ప్రభుత్వంలో ఎవ్వరు పట్టించుకోకపోవడంతో ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని పిప్పర గ్రామానికి చెందిన గణప వరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇందుకూరి రామకృష్ణంరాజు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా దుతూ ఆసుపత్రిని శుభ్రపరిచే క్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆసుపత్రిలో చెత్తాచెదారం శుభ్రం చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పార్టీలకతీతంగా సహకరిస్తాం

విశాలాంధ్ర-పెదవేగి: ప్రజా సమస్యలపై పార్టీలకతీతంగా సహకరిస్తామని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ తెలిపారు. దుగ్గిరాల లోని క్యాంపు కార్యాలయంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ను దెందులూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆలపాటి నరసింహ మూర్తి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ రాజకీయాలు ఎప్పుడూ హుందాతనంగా ఉండాలని, కష్టాల్లో ఉన్న పేదల సమస్యల పరిష్కారంలో పార్టీలకతీతంగా సేవలు అందించటానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పెదవేగి మండల అధ్యక్షులు బొప్పన సుధా, సీనియర్ నాయకులు తాతా సత్యనారాయణ సహా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం

విశాలాంధ్ర- తాడేపల్లిగూడెం : పేద ప్రజలందరికీ కార్పొరేట్ స్థాయి విద్య అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని జనసేన పార్టీ యువ నాయకులు బొలిశెట్టి రాజేష్ పేర్కొన్నారు. పట్టణం లోని 15 వార్డు ఎంకే ఎలి మెంటరీ స్కూల్లో మంగళవారం ప్రధానోపాధ్యాయులు ఎండి అమిరుద్దీన్ అధ్యక్షతన విద్యార్థులకు కిట్లను అందించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి రాజేష్ మాట్లాడుతూ తాము కూడా విద్యా సంస్థ నిర్వహిస్తున్నామని ఆ విద్యాసంస్థలో పేదలకు, మధ్యతరగతి వారికి దగ్గరగా ఫీజులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన వార్డు ఇన్‌చార్జి అడబాల రామారావు, పత్యాల ఎంకన్న, దూద్ బాష, పజ్జూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన ట్రస్ట్‌కి విరాళం

విశాలాంధ్ర - ఐ. పోలవరం : నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న మురమళ్ల శ్రీ వీరేశ్వర స్వామి వారి నిత్యాన్నదాన ట్రస్ట్‌కి భక్తురాలు సోమవారం రాత్రి విరాళం అందించారు. అమలాపురం చెందిన చెక్క శ్రీలక్ష్మి రు.10,000/ (పది వేలు) ఆలయ పర్యవేక్షణ అధికారి బి వీరభద్ర రావుకు అందజేశారు. ఈ సందర్భంగా దాతను కార్యనిర్వాహణాధికారి మాచిరాజు లక్ష్మీనారాయణ అభినందించారు. కార్య నిర్వాహణాధికారి మాట్లాడుతూ" శ్రీ వీరేశ్వర అన్నదాన ట్రస్ట్"కి 80 జి వర్తింపు ఉన్నందున విరివిగా విరాళాలు అందించాలని ఏదేని గుర్తింపు కార్డ్ చూపించి అన్నదాన విరాళంలో పాల్గొనాలని అధికారులు సూచించారు. తొలుత వీరికి అర్చకులు బ్రహ్మశ్రీ ఉండి దత్తు శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక దర్శనం అందించి అనంతరం ఆలయ మర్యాదలతో శేష వస్త్రం, స్వామి వారి చిత్ర పటం, ప్రసాదం అందజేసి సత్కరించారు. నిత్యం స్వామి వారి ఆలయంలో రాత్రి కల్యాణానికి విచ్చేసే భక్తులకు శ్రీ వీరేశ్వర అన్నదాన ట్రస్ట్ ద్వారా నిత్యాన్నదాన పథకాన్ని దేవస్థానం ఏర్పాటు చేసింది. ప్రతిరోజూ భక్తులు నిత్యాన్నదానంలో పాల్గొంటూ ఉంటారు. స్వామి వారికి సమర్పించే కానుకలు, మొక్కుబడులు, అలాగే నిత్యాన్నదాన విరాళాలు, పరోక్ష సేవలు ఆన్లైన్ ద్వారా చెల్లించే అవకాశం ఉందని దేవాదాయశాఖ అధికారిక వెబ్సైట్ www.sriveereswaraswamytemple.com, aptemple.ap.gov.in ద్వారా స్వామి వారి ఆలయాన్ని ఎంపిక చేసుకోవాలని సూచించారు.

పారిశ్రామిక సందర్శనలో ఆదిత్య విద్యార్థులు

విశాలాంధ్ర - గండేపల్లి : సూరంపాలెంలోని ఆదిత్య డిగ్రీ, పిజి కళాశాల, ఫోరెన్సిక్ విద్యార్థులు రెండు రోజులపాటు రామదాస్ పేపర్ బోర్డ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సందర్శించారు. ఈ విద్యాక్షేత్ర సందర్శన ఒక ప్రముఖ పేపర్ మిల్లు యొక్క క్లిష్టమైన కార్యకలాపాలపై సమగ్ర అంతర్దృష్టిని పొందే ప్రాథమిక లక్ష్యంతో ప్రణాళిక చేయబడింది. కాగితపు ఉత్పత్తిలో చేరి ఉన్న అధునాతన తయారీ ప్రక్రియల గురించి విద్యార్థులకు వాస్తవ అవగాహనను అందించడం ఈ పర్యటన లక్ష్యం. వారు పరిశ్రమ నిపుణులతో చర్చలు జరిపారు, ఉత్పాదక ప్రక్రియల ప్రత్యక్ష ప్రదర్శనలను గమనించారు. మిల్లుచే అమలు చేయబడిన పర్యావరణ సుస్థిరత పద్ధతులను పరిశోధించారు. ఈ సందర్శన కాగితం తయారీ కార్యకలాపాలు మరియు దాని ఫోరెన్సిక్ చిక్కులు రెండింటిపై వారి అవగాహనను గణనీయంగా మెరుగుపరుస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ అనిల్ చవాన్ తెలిపారు.

గుమ్మిలేరులో వృద్ధుడికి సైకిల్ వితరణ

విశాలాంధ్ర - ఆలమూరు : ఆలమూరు మండలంలోని గుమ్మిలేరు గ్రామంలో సర్పంచ్ గుణ్ణం రాంబాబు చేతుల మీదుగా ఒక వృద్ధుడికి సైకిల్ వితరణ చేశారు. ఆ వృద్ధుడు గత కొంతకాలంగా గ్రామానికి పరిసర ప్రాంతాల్లో కాలినడకన సంచారిస్తూ పొట్టకూటి కోసం కొబ్బరి చీపుర్లు విక్రయిస్తూ జీవనం సాగించే వారు. అయితే విషయం తెలుసుకుని చూసి చలించిన సర్పంచ్ రాంబాబు తన సొంత నిధులతో నూతన సైకిల్‌ను ఆ వృద్ధుడికి బహుకరించి వ్యాపారాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. ఈ మేరకు సర్పంచును గ్రామంలో పలువురు అభినందించారు.

పెంపుడు జంతువులపై అవగాహన

విశాలాంధ్ర - ఆలమూరు : జంతువులకు సైతం హక్కులుంటాయని, విద్యార్థులు ఈ అంశంపై అవగాహన పెంచుకోవాలని ఆలమూరు పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఎల్ అనిత వ్యాఖ్యానించారు. మండల కేంద్రమైన ఆలమూరులోని బొబ్బా జయశ్రీ బాలికోన్నత పాఠశాల, పెనికేరు గుమ్మిలేరు పాఠశాలల్లో విద్యార్థులకు మంగళవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జంతువులని హింసిస్తే చట్ట ప్రకారం తీసుకునే చర్యలు, పెంపుడు జంతువుల పట్ల వ్యవహరించాల్సిన తీరు, సకాలంలో వ్యాక్సినేషన్ తదితర అంశాలపై విద్యార్థులకు పశువైద్యులు అవగాహన కల్పించారు.

న్యాక్ కమిటీ పర్యటనకు అందరూ సహకరించండి

విశాలాంధ్ర - సీతానగరం: న్యాక్ కమిటీ పర్యటనకు అందరూ సహకరించి విజయవంతం చేయాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి చిట్టి బాబు అన్నారు. మండలంలో సీతానగరం గ్రామంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల గత కొన్ని దశాబ్దలుగా ఏటిపట్టు గ్రామాల విద్యార్దులకు బంగారు భవిష్యత్తు అందిస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు. అయితే ఈ కళాశాల ఇంకా మెరుగు పరిచే విధంగా ఉన్నత విద్యా మండలి నుండి జూన్ 27,28వ తేదీల్లో న్యాక్ కమిటీ ఈ కళాశాల గ్రేడ్ ను నిర్ణయించడానికి రెండు రోజులు పాటు కళాశాలలో పర్యటించ నుంది అని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ న్యాక్ కమిటీ రెండు రోజు కళాశాలలో పర్యటించి సౌకర్యాలు, సదుపాయాలు పరిశీలించి కళాశాలకు గ్రేడ్ నిర్ణయిస్తారు అని అన్నారు. దీనిలో భాగంగానే కళాశాలలో ప్రస్తుతం చదువుతున్న, పూర్వ విద్యార్థులతో, విద్యార్దులు తల్లిదండ్రులలో సమావేశం అవుతారు అని అన్నారు. కావున జూన్ 27వ తేదీన విద్యార్దులు, విద్యార్దులు తల్లిదండ్రులు కళాశాలకు వచ్చి నెక్ కమిటీ విజయవంతం చేయాలని కోరారు.

కిలో రూ.352 పలికిన పొగాకు ధర

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి పొగాకు వేలం కేంద్రంలో మంగళవారం జరిగిన వేలంలో ఎంఎల్ఎస్ పొగాకు కిలో 352 రూపాయలు రేటు పలికింది ఎన్ఎల్ఎస్ పొగాకు చరిత్రలో భారత దేశంలోనే అత్యధిక రేటు పెరిగింది. భారతదేశంలో ఎన్ ఎల్ ఎస్ ఎస్ బి ఎస్ సి బి ఎస్ ఎస్ ఎస్ ఎల్ కర్ణాటకలో పొగాకు ఉన్న అత్యధికంగా ఆంధ్రప్రదేశ్లో ఉత్తరాంధ్ర తేలిక నెలలో పండించే ముఖ్యంగా పశ్చిమగోదావరి ఖమ్మం తూర్పుగోదావరి జిల్లాలో పండించే ఎన్ఎల్ఎస్ పొగాకు కిలో 352 రూపాయలు రేటు పలకటం రైతు వర్గాల్లో సంతోషం వెల్లటవుతుంది. ఒకప్పుడు చిట్టడివితో నిండి ఉన్న గోపాలపురం దేవరపల్లి కొయ్యలగూడెం జంగారెడ్డిగూడెం టీ నర్సాపురం కామవరపుకోట వినాయకపురం తాడువాయి వంటి గ్రామాలలో వర్జినియ పొగాకు 1965 ప్రాంతంలో ఈ ప్రాంతాలలో రైతులు ప్రయోగాత్మకంగా ఎన్ఎల్ఎస్ పొగాకును పండించటం ప్రారంభించారు కాలక్రమంగా 1985 నుండి ఎన్ ఎల్ ఎస్ ఏరియాలో పొగాకు ఉత్పత్తి గణనీయంగా పెరిగింది ప్రస్తుతం 2024 సంవత్సరంలో ఎన్ఎల్ఎస్ ఏరియాలో పండించే పొగాకుకు మంచి రేటు పలికింది దీంతో రైతులకు పొగాకు పంటపై మరింత ఉత్సాహం ఏర్పడుతుంది. ఒకప్పుడు పొగాకు పంట గిట్టుబాటు కాదని ఉద్దేశంతో కొబ్బరి పామాయిల్ జీడిమామిడి పంటలు వేయటం రైతులు ప్రారంభించారు. గత రెండు సంవత్సరాల నుండి పొగాకు రేటు గణనీయంగా పెరగటం వలన మళ్ళీ రైతులు మామిడి జీడి మామిడి పండ్లను తీసివేస్తున్నారు. పొగాకు పొలం కవులు రేటు కూడా పెరుగుతుంది ఎమ్మెల్యే దేవరపల్లి పొగాకు వేలం కేంద్రంలో మంగళవారం జరిగిన వేలంలో ఎంఎల్ఎస్ పొగాకు కిలో 352 రూపాయలు రేటు పలికింది. ఎన్ఎల్ఎస్ పొగాకు చరిత్రలో భారతదేశంలోనే అత్యధిక రేటు పెరిగింది. భారతదేశంలో ఎన్ ఎల్ ఎస్ ఎస్ బి ఎస్ సి బి ఎస్ ఎస్ ఎస్ ఎల్ కర్ణాటకలో పొగాకు ఉన్న అత్యధికంగా ఆంధ్రప్రదేశ్లో ఉత్తరాంధ్ర తేలిక నెలలో పండించే ముఖ్యంగా పశ్చిమగోదావరి ఖమ్మం తూర్పుగోదావరి జిల్లాలో పండించే ఎన్ఎల్ఎస్ పొగాకు కిలో 352 రూపాయలు రేటు పలకటం రైతు వర్గాల్లో సంతోషం వెల్లటవుతుంది . ఒకప్పుడు చిట్టడివి తో నిండి ఉన్న గోపాలపురం దేవరపల్లి కొయ్యలగూడెం జంగారెడ్డిగూడెం టీ నర్సాపురం కామవరపుకోట వినాయకపురం తాడువాయి వంటి గ్రామాలలో వర్జినియ పొగాకు 1965 ప్రాంతంలో ఈ ప్రాంతాలలో రైతులు ప్రయోగాత్మకంగా ఎన్ఎల్ఎస్ పొగాకును పండించటం ప్రారంభించారు . కాలక్రమంగా 1985 నుండి ఎన్ ఎల్ ఎస్ ఏరియాలో పొగాకు ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. ప్రస్తుతం 2024 సంవత్సరంలో ఎన్ఎల్ఎస్ ఏరియాలో పండించే పొగాకుకు మంచి రేటు పలికింది దీంతో రైతులకు పొగాకు పంటపై మరింత ఉత్సాహం ఏర్పడుతుంది. ఒకప్పుడు పొగాకు పంట గిట్టుబాటు కాదని ఉద్దేశంతో కొబ్బరి పామాయిల్ జీడిమామిడి పంటలు వేయటం రైతులు ప్రారంభించారు .

అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర - కొవ్వూరు : వర్షాకాలం కావడంతో గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా పంచాయతీ కార్యదర్శులు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా తొలిసారి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎంపీపీ కాకర్ల నారాయుడు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికే కాకినాడ వంటి పట్టణాల్లో డయేరియా వ్యాప్తి చెందిందని అటువంటి పరిస్థితి గ్రామాల్లో తలెత్త కుండా చూడాలని ఆదేశించారు అదేవిధంగా తాగునీరు వీధిలైట్ల నిర్వహణ పై దృష్టి సారించాలన్నారు. నిధులకు ఏమైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా అధికారులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టూమెన్ సభ్యులుజొన్నలగడ్డ చౌదరి కంటమణి రామకృష్ణ మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభంకానున్న 'మెడ్ యునైటెడ్ క్లినిక్ '

విశాలాంధ్ర - ఆత్రేయపురం : ఆల్టైమ్ క్షత్రియ లెజెండ్, గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం కులపతి, చైతన్య గ్రూప్ ఛైర్మన్, నిత్య చైతన్యశీలి, కెవివి సత్యనారాయణరాజు ఆశీస్సులతో కిమ్స్ అమలాపురం ఎండి కలిదిండి రవివర్మ సారధ్యంలో "మెడ్ యునైటెడ్ క్లినిక్ "ఆత్రేయపురంలో త్వరలో ప్రారంభం. అందుబాటులో ఉండే సేవలు ప్రతి రోజు ఒక సూపర్ స్పెషాలిటీ డాక్టర్, టెస్టింగ్ లాబ్, 20% డిస్కౌంట్ మెడికల్ షాపు, ఇసిజీ, 2డి ఎకో వరకు "ప్రివెంటేషన్ ఇస్ బెటర్ దన్ క్యూర్" అనే సూత్రంనకు అనుగుణంగా గ్రామీణ వైద్యరంగంలో మెడ్ యునైటెడ్ ఒక ఆదర్శవంతమైన ఫలితాలు అందించాలని ప్రగాఢంగా కోరుకుంటు గాదిరాజు ప్రసాదరాజు, తదితరులు శుభాభినందనలు తెలిపారు.

ప్రభుత్వ బడిలో పిల్లలను చేర్పించండి

విశాలాంధ్ర - కరప : ప్రభుత్వ బడులలో పిల్లలను చేర్పించాలని ఎంఈఓ కెబి కృష్ణవేణి తల్లితండ్రులను కోరారు. కరప మండలం నడకుదురు గ్రామంలో నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ బడులలో పిల్లలను చేర్పించి, ప్రోత్సహించాలని పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రత్యేక రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని పిల్లలు తల్లిదండ్రులను కోరారు. సత్యనారాయణ, అంగన్వాడి వర్కర్స్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు సిఆర్పిలు పాల్గొన్నారు.

జన సైనికుల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర - గండేపల్లి : ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించిన సందర్భంగా మురారి జనసైనికులు గండేపల్లి మండలం మురారిలో నియోజకవర్గ జనసైనికులకు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి అనంతరం విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాల పాటు ఎన్నో కష్టాలు పడి, అవమానాలు దిగమింగుకొని, పార్టీని, నాయకులను బలోపేతం చేసి పోటీ చేసిన 21 స్థానాల్లో 21 మంది ఎమ్మెల్యేలను, ఇద్దరు ఎంపీలను గెలిపించుకుని, కేంద్ర స్థాయిలో ఆయనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఏకైక నేత పవన్ కళ్యాణ్ అని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ ఐదు సంవత్సరాలు ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తారని అన్నారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో భాగంగా మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐదు అంశాలపై తొలి సంతకం చేయడం హర్షనీ యమని రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూరంపాలెం బాలు, బుదిరెడ్డి శ్రీనివాస్, వులిసి బరాజు, గోకేడ ప్రసాద్, మేక వీరబాబు, నల్లల శివ, దీపు, నరేష్, కుంచే కోటి, అధిక సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కాకినాడ : స్థానిక శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు కొండబాబు జన్మదిన వేడు కలను గాంధీనగర్ వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహిం చారు. వార్డు ఇంచార్జ్ జొన్నా డ వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో సిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎం వీరు, స్థానిక వైద్యుడు డాక్టర్ కొండమూరి సత్యనారాయణ, పులుపుకూర శ్రీనివాస్ పాల్గొని వృద్ధుల సమక్షంలో కేకు కట్ చేసి శాసన సభ్యులు కొండబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం వృద్ధులకు కేకుతోపాటు పళ్ళు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికవార్డుకు చెందిన టీడీపీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

ఖండవల్లి విగ్రహం ధ్వంసం కేసులో మతాలకు, పార్టీలకు సంబంధం లేదు : డీఎస్పీ

విశాలాంధ్ర - పెరవలి : తూర్పు గోదావరి జిల్లా పెరవలి మండలం ఖండవల్లి గ్రామంలో వెంకటేశ్వర స్వామి వారి విగ్రహం కావాలని ఎవరు ధ్వంసం చేయలేదని, మార్కెట్ కమిటీ వారు స్వంతంగా విగ్రహం తరలించడం నేరం కావున కేసు కట్టామని, ఈ విగ్రహం కేసులో కులాలకు మతాలకు పార్టీలకు ఎటువంటి సంబంధం లేదని, విగ్రహం పెట్టిన వాళ్ళు తీసేసిన వాళ్ళు హిందువులే అని కొవ్వూరు డీఎస్పి శ్రీనివాస్ మూర్తి అన్నారు. పెరవలి పోలీస్ స్టేషన్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మే 10వ తేదీ తెల్లవారుజామున రెండు గంటల సమయంలో ఖండవల్లి జాతీయ రహదారి ప్రక్కన ఉన్న కనకదుర్గమ్మ గుడి ప్రక్కన గుడికి సంబంధించిన మార్కెట్ యార్డ్ స్థలంలో ఎటువంటి గుడి కమిటీ వారి అంగీకారం కానీ లేదా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎటువంటి ప్రభుత్వ అనుమతి కానీ లేకుండా ఖండవల్లి గ్రామానికి చెందిన ఆనందం వీర గణపతి కూనపురెడ్డి పెద్దకాపు కౌలూరి ఉమామహేశ్వరరావు మరియు మరి కొంతమంది కలిసి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి విగ్రహం ఏర్పాటు చేసి ఉన్నారన్నారు. దీనిపై ఖండవల్లి విఆర్వో ,పంచాయతీ కార్యదర్శుల ఫిర్యాదు మేరకు మే 10వ తేదీ న పై ముగ్గురు మీద మరియు మరి కొంతమంది మీద పెరవలి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగింది అన్నారు. తర్వాత సదరు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి విగ్రహం పెట్టిన విషయంపై కనకదుర్గమ్మ గుడి కమిటీ సభ్యులు కొందరు విగ్రహ ప్రతిష్టాపన పై అభ్యంతరం వ్యక్తం చేసి మార్కెట్ యార్డు వద్ద రైతులకు వ్యాపారం చేసుకోవడానికి ఇబ్బందిగా ఉంటుందని సదరు విగ్రహానికి వేరే చోట స్థలం కొని అక్కడ గుడి కట్టించి విగ్రహం అక్కడ పెడదామని గుడి కమిటీ సభ్యులు మరియు విగ్రహం పెట్టినవారు కలిసి రెండుసార్లు సమావేశం నిర్వహించగా సదరు విషయం పరిష్కారం అవ్వలేదు అన్నారు. దీనితో మరోసారి సమావేశం నిర్వహించి ఈ సమస్య పరిష్కరించుకుందామని ఇరు వర్గాల వారు నిర్ణయించుకోవడం జరిగిందని. ఇది ఇలా ఉండగా జూన్ 23వ తేదీ రాత్రి 11 గంటల 30 నిమిషాలు తర్వాత కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు సదరు స్థలంలోకి ప్రవేశించి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి విగ్రహాన్ని తీసి ఖండవల్లి గ్రామంలో రైతు భరోసా కేంద్రం వద్దకు తెచ్చి పెట్టినట్టు సదరు విగ్రహం తరలించి క్రమంలో విగ్రహం కొంత భాగం విరిగినట్లుగా ఆ విగ్రహం పెట్టిన ఆనందం వీర గణపతి వగైరాలు పెరవల్ పోలీస్ స్టేషన్ నందు సదరు విషయంపై రిపోర్ట్ ఇవ్వగా కేసు నమోదు చేయడం జరిగింని సదరు రెండు కేసులను కూలంకషంగా దర్యాప్తు చేసి నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పీకే శ్రీనివాస్ మూర్తి తెలియజేశారు. అదేవిధంగా గ్రామంలో ఎవరైతే శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా దుష్ప్రచారం చేస్తున్నారో వారిపై కూడా క్రిమినల్ చర్యలు తీసుకోబడతాయి అన్నారు త్వరలోనే గ్రామంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించి గ్రామాన్ని పరిరక్షించడం జరుగుతుంది అన్నారు అప్పటివరకు అక్కడ పోలీస్ పికెట్టు ఏర్పాటు చేస్తాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు సర్కిల్ ఇన్స్పెక్టర్ వి జానకిరామయ్య పెరవలి ఎస్సై ఏజిఎస్ మూర్తి ఉండ్రాజవరం ఎస్సై వి అప్పలరాజు పాల్గొన్నారు.

తూతూమంత్రంగా పారిశుధ్య వారోత్సవాలు

విశాలాంధ్ర - రాజానగరం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన పారిశుధ్య వారోత్సవాలను రాజానగరం మండలంలో తూతూ మంత్రంగా మంగళవారం ప్రారంభించారు.జిల్లా కలెక్టర్, నియోజకవర్గ శాసనసభ్యులు ఆదేశాలను మండల అధికారులు బేఖాతరు చేస్తున్నారని పలువురు ఆరోపించారు. పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా గ్రామంలోని మంచినీటి ట్యాంకులను శుభ్రపరచడం, మంచినీటి ట్యాంకులు వద్ద క్లోరినేషన్ చేయడం,స్కూల్స్ అంగన్వాడీ కేంద్రాలు త్రాగునీటినీ పరీక్షించడం,గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించడం,డ్రెయిన్స్ శుభ్రపరచడం, ఇంటింటా ఫీవర్ సర్వే నిర్వహించి ప్రజారోగ్యం పై అవగాహన కల్పించాల్సిన బాధ్యత సంబధిత అధికారులు పై ఉంది.అయితే తమకు ఏమి పట్టనట్టుగా అధికారులు వ్యవహరిస్తూ సచివాలయం ఉద్యోగులకి,పారిశుధ్య సిబ్బందికి అప్పగించి చేతులు దులుపుకుంటున్నరని పలువురు వాపోతున్నారు. దీనిలో భాగంగా తొలిరోజు రాజానగరం, నరేంద్రపురం, సీతారామపురం, చక్రద్వారబంధం,దివాన్ చెరువు తదితర గ్రామాల్లో నిర్వహించిన పారిశుధ్య వారోత్సవ కార్యక్రమాలను మామ అనిపించారు అనే ఆరోపణలు వెల్లువెత్తాయి

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే దాట్ల చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర - కాట్రేనికోన : మండలంలోని గెద్దనపల్లి పంచాయతీ దగ్గర మంగళవారం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన మాగాపు నాగరాజు, చింతా లోవరాజు కుటుంబాలకు ఐదు లక్షలు రూపాయలు చప్పున చెక్కులును ముమ్మిడివరం శాసన సభ్యులు దాట్ల బుచ్చిరాజు పంపిణీ చేశారు. అమలాపురం ఆర్డివో సమక్షంలో పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గెద్దనపల్లి సర్పంచ్ దంతులూరి సీతారామకృష్ణంరాజు, కాట్రేనికోన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు, రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావు, కాట్రేనికోన మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వెంట్రు సుధీర్, జిల్లా బిసి సెల్ అధికార ప్రతినిధి విత్తనాల వెంకటరమణ, ఇసుకపట్ల వెంకటేశ్వరరావు, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు కాశి నరేష్ బాబు, సత్తాల ప్రసాద్, పిన్నమరాజు రంగరాజు, దండు వాసు, మాజీ ఎంపీటీసి కముజు లక్ష్మిరమణారావు, గిడ్డి నాగరాజు,రేవు రమేష్, మాదే యోగేశ్వరి పాల్గొన్నారు.

25వ రోజు జీడిపిక్కల కార్మికుల ఆందోళన

విశాలాంధ్ర - ఏలేశ్వరం : మండలంలోని చిన్నింపేట జీడీ పిక్కల పరిశ్రమలో అక్రమంగా తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని చేపట్టిన ఆందోళన మంగళవారంకి 25వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సిఐటియు నాయకుడు రొంగల ఈశ్వరరావు మాట్లడుతూ యాజమాన్యం కనీసం కార్మికులతో మాట్లాడడానికి సిద్ధపడకపోవడం అన్యాయమన్నారు. పనిచేయించుకుని ఇప్పుడు వారిని సంబంధం లేని వ్యక్తులుగా చూడడం సరికాదని వారన్నారు. తక్షణమే కార్మికులను పరిశ్రమలోకి తీసుకుని ప్రొడక్షన్ పెంచి పని కల్పించాలని వారు అన్నారు. ప్రభుత్వ అధికారులు జోక్యం చేసుకుని కార్మికులకు అండగా నిలవాలని కోరారు. ఇప్పటి వరకు కార్మికుల చేత పని భారం పెంచి లాభాలు సంపాదించిన యాజమాన్యం ఇప్పుడు కార్మికులంటేనే దూరంగా పెట్టే పరిస్థితి కార్మిక చట్టాలకు వ్యతిరేకించడమే అన్నారు. అందరికీ ఉపాధి కాపాడాలని, కార్మిక చట్టాలు ఈ పరిశ్రమలో అమలు చేసేటట్లు అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ సాల్మన్ రాజు, బి నాని, ఎన్ సుబ్బారావు, బి అప్పారావు, వై చిన్ని, వి సతీష్, ఏ కుమారి, ఏ రత్నం, ఎం ప్రియాంక, సూర్యావతి, గౌరీ, దుర్గా పాల్గొన్నారు.

ఖరీఫ్ సీజన్‌కు వరి విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర - ఏలేశ్వరం : రైతులకు ఖరీఫ్ సీజన్లో నాటుకునేందుకు నాణ్యమైన వరి విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని ఏలేశ్వరం మండల అగ్రికల్చర్ ఆఫీసర్ బి జ్యోతి తెలిపారు. మండలంలోని ఏలేశ్వరం అర్బన్, సి మరాయవరం, రమణయ్యపేట, మర్రివీడు, జె అన్నవరం, తూర్పు లక్ష్మీపురం, తిరుమాలి, ఎర్రవరం1, 2, పెద్దనాపల్లి-1, 2 రైతు భరోసా కేంద్రాలలో ప్రత్తిపాడు శాసన సభ్యులు వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాలను అనుసరించి ఈ ఖరీఫ్ 2024 సీజన్‌కు గాను వరి విత్తనాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన విధంగా ఒక కేజీ వరి విత్తనాలకి రూ.5/-సబ్సిడీతో నాణ్యమైన విత్తనాలను వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అందించడం జరుగుతుందని, రైతులు విత్తనాలను ఎక్కడ కొనుగోలు చేసిన మొదటిగా మొలక శాతంను పరీక్షించుకోవాలని తెలిపారు. విత్తనాలు కావలసిన రైతులు తమ గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రానికి వెళ్లి తీసుకోవచ్చని తెలిపారు. విత్తనాలు నారు పోసుకునే ముందు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసుకోవాలని విత్తన శుద్ధి మందులు రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అలమండ చలమయ్య, మూది నారాయణస్వామి, పలివెల శ్రీనివాసు, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ నాయకులు రైతు భరోసా కేంద్ర సిబ్బంది మరియు అధిక మొత్తంలో రైతులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - గండేపల్లి : వర్షాకాలంలో వచ్చు అంటువ్యాధులు ప్రబలకుండా మరియు దోమ సంబంధిత సీజనల్ వ్యాధులు మొదలగునవి గ్రామాలలో ప్రబలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని గండేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కెవి నరేష్ సూచించారు. డాక్టర్ కెవి నరేష్ మాట్లాడుతూ వర్షాకాలంలో అంటువ్యాధులు మరియు సీజనల్ వ్యాధులు వచ్చు అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ గృహ పరిసరాల శుభ్రత,వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య సూత్రాలు గ్రామ ప్రజలందరూ పాటించాలి. ప్రజలందరూ కాచి చల్లార్చిన నీటిని లేదా క్లోరినేషన్ చేసిన నీటిని మాత్రమే త్రాగాలి. నిలువ ఉంచిన మాంసం, చేపలు ఇతర ఆహార పదార్థాలు తినరాదు. ముఖ్యంగా అంటు వ్యాధులు ప్రబలినప్పుడు నిలువుంచిన ఆహారం తినరాదు. మరియు ఆహారం వేడిగా ఉన్నప్పుడే తినాలి. ఆహారంపై ఎల్లప్పుడూ మూతలు పెట్టి ఉంచాలి. దోమకాటు నుండి రక్షణ కొరకు దోమతెరలు వాడాలి. లెట్రిన్ గొట్టాలకు నెట్ విధిగా కట్టు కోవాలి. బహిరంగ మలవిసర్జన చేయరాదు. మల, మూత్ర విసర్జన చేసిన తర్వాత భోజనానికి ముందు విధిగా చేతులను ఆరోగ్య సిబ్బంది తెలియపరచిన విధంగా శుభ్రపరచుకోవాలి. వాంతులు, విరోచనాలు అయితే వెంటనే ఆరోగ్య కార్యకర్త లేదా ఆశా కార్యకర్తకు తెలియపరచాలి. విరోచనాలు అయినప్పుడు విరోచనం అయిన ప్రతిసారి ఓఆర్ఎస్ ద్రావణం తాగాలి. లేదా కొబ్బరి నీరు, గంజి లేదా పంచదార, ఉప్పు కలిపిన నీరు తప్పనిసరిగా తాగాలి. ఆరోగ్య సిబ్బంది ఇచ్చిన జింక్ మాత్రలు కూడా విధిగా వేసుకోవాలి తద్వారా ఇమ్యూనిటీ పెరుగుట శ్వాసకోశవ్యాధులు రాకుండా అరికట్టబడును. ప్రతి శుక్రవారం ఇంటిలో ఉన్న నీటి నిల్వలు ఇంటి బయట ఉన్న నీటి నిల్వలు పూర్తిగా ఖాళీ చేసి ఆరబెట్టి మరలా నీటిని నింపుకోవలెను. తద్వారా దోమల వల్ల వచ్చే డెంగ్యూ, చికెన్ గున్యా మొదలగు అంటు వ్యాధులను అరికట్టవచ్చు. తప్పనిసరిగా ఫ్రైడే డ్రైడే ప్రతి ఇంటి వారు పాటించాలి. ఈ జాగ్రత్తలను తీసుకొనుట ద్వారా వ్యాధి యొక్క తీవ్రత తగ్గించుట మరియు సమాజంలో ఎక్కువగా ప్రబలకుండా అరికట్టవచ్చునని వైద్యాధికారి డాక్టర్ కెవి నరేష్ తెలియజేశారు.

మెరుగైన వైద్యం అందించడమే మా సంకల్పం

- ప్రతి 15 రోజులకు ఆసుపత్రిని తనిఖీ చేస్తాం
- దాతల సహకారంతో ఆసుపత్రిలో సౌకర్యాలు మెరుగుపరుస్తాం
- సిబ్బందిని నియమించాలని మంత్రిని కోరాం
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : రాజమండ్రి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మంచి వైద్యం అందుతుందని ప్రజలకు చాలా నమ్మకం ఉందని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆసుపత్రిలో నెలకొన్న చిన్నపాటి లోపాలను సరి చేసి రోగులకు మెరుగైన వైద్యం అందేలా చూస్తామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం ఆయన కూటమి నాయకులతో కలిసి పరిశీలించారు. వివిధ విభాగాలను తనిఖీ చేసి లోటుపాట్లను ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇక్కడ కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందుతుందని ప్రజలు విశ్వసిస్తారని అన్నారు. దాని అనుగుణంగానే రాజమండ్రి చుట్టు పక్కల ప్రాంతాల నుంచి నిత్యం వేల సంఖ్యలో వైద్యం కోసం ఈ ఆసుపత్రికి వస్తుంటారని అన్నారు. అయితే కొన్ని జాప్యాలు ఉన్నాయన్నారు. తాము చేసిన పరిశీలనలో కనిపించిన ఆ జాప్యాలను సూపరింటెండెంట్ దృష్టిలో ఉంచామన్నారు. ఓపీ విషయంలో సర్వర్ లోపం కారణంగా కొద్దిగా జాప్యం జరుగుతోందని దానిని కూడా సరి చేసే ప్రయత్నాలు జరుగుతున్నా యన్నారు. సర్వర్ పని చేయని పక్షంలో మాన్యువల్‌గా ఓపీ ఇస్తున్నారన్నారు. గతంలో మందుల కొరత ఉందని, అయితే అది సరి అయ్యిందని సూపరింటెండెంట్ తమ దృష్టికి తీసుకువచ్చా రన్నారు. టెస్టింగ్ ఎక్విప్ మెంట్ రిక్వైర్‌మెంట్ ఉన్న నేపధ్యంలో ఏపీ పేపరు మిల్లు వారికి అర్జీ పెట్టి సిఎస్ఆర్ ఫండ్స్ తీసుకువచ్చి వాటిని సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వైద్యం కోసం వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసే బాధ్యతను తాము ఎన్నికల నేపధ్యంలో ప్రకటించిన ఆరోగ్యకరమైన రాజమండ్రికి కోసం తాము నిరంతరం కృషి చేస్తామన్నారు. ఆసుపత్రి ఆవరణలో జరుగుతున్న నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసి వాటిని అందుబాటు లోకి తీసుకువచ్చేలా చూస్తామన్నారు.

ప్రతి 15 రోజులకు ఒకసారి ఆసుపత్రిని తనిఖీ చేస్తాం : తాము ఇక్కడితో ఆగకుండా ప్రతి 15 రోజులకు ఒకసారి ఆసుపత్రిని తనిఖీ చేస్తామన్నారు. రోగులకు అందుతున్న వైద్యం విషయంలో వారినే సమస్యలు అడిగి తెలుసుకుంటామన్నారు. వైద్యులు అందిస్తున్న వైద్యం తీరు, మందులు ఇతర సౌకర్యాల పట్ల ప్రజలు చెప్పిన దానిపై తమ పరిధిలో జరిగితే వెంటనే పరిష్కరిస్తామని, లేదా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఆరోగ్యకర రాజమండ్రిలో భాగంగా మొదటి అడుగుగా నగరంలోని డ్రైనేజీ వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నామన్నారు. తరువాత ప్రజలకు అత్యవసరమైన వైద్యంపై దృష్టి పెట్టామన్నారు. ఆసుపత్రి స్కానింగ్ మెషిన్లను కూడా అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. తమ ఎన్డీయే కూటమి సంకల్పం కూడా ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమేనని అన్నారు.

సిబ్బందిని నియమించాలి : ఆసుపత్రి అవసరాలకు తగ్గట్టుగా సిబ్బంది లేరని, ఆ విషయాన్ని వైద్య శాఖ మంత్రి వారి దృష్టికి తీసుకువెళ్ళామన్నారు. వెంటనే స్పందించిన మంత్రి అందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఆర్థిక పరమైన అంశాలను కూడా ఆయన దృష్టికి తీసుకువెళ్ళామని, ఎమర్జెన్సీ బేసెస్ కింద ఒకటి, రెగ్యులర్ బేసెస్ కింద నిధులు మంజూరు చేయాలని కోరామన్నారు. అలాగే ఎఎన్ఎంలుగా రెండేళ్ళ శిక్షణ పూర్తి చేసుకున్న వారిని రిలీవ్ చేయాల్సి ఉందని, అయితే జీవోలు ఇచ్చి వారిని ఇంకా ఆసుపత్రిలో ఉంచుతున్నారని, ఈ విషయం పై తమ సమస్యను పరిష్కరించాలని ఎఎన్ఎంలుగా శిక్షణ పూర్తి చేసుకున్న వారు విన్నవించగా ఆ విషయాన్ని కూడా మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించి అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్నారని తెలిపారు. ఏ ఏమైనా ఈ ప్రభుత్వం ప్రజల విశ్వాసం, నమ్మకంతో ఏర్పడిరదని, వారి నమ్మకాన్ని, విశ్వాసాన్ని వమ్ము చేయకుండా మంచి పాలన అందిస్తుందన్నారు.